జంతువుల్లో రసాయనిక సమన్వయం

1. నాడీ మండలానికి, అంతస్రావీ గ్రంధి వ్యవస్థకు వారధిలా పనిచేసే గ్రంథి _____.
2. _____గ్రంధి పెరుగుదల హార్మోన్‌ను విడుదల చేస్తుంది.
3. ఆక్సిటాసిక్, వేసోప్రెస్సిన్ హార్మోన్‌లను ఉత్పత్తి చేసే గ్రంధి _____.
4. అవయవాలను సమన్వయపరచే రసాయన పదార్థాలను_____అంటారు.
5. నాళాలు లేని గ్రంధులను _____గ్రంధులంటారు.
6. హార్మోన్లు వాటి స్రావాలను_____లోకి విడుదల చేస్తాయి.
7. హార్మోన్లు చర్య జరిపే కణజాలాన్ని లేక అంగాన్ని _____ లేక _____ అంటారు.
8. శరీరంలో అతిముఖ్యమైన గ్రంధి _____.
9. తగినంత మొత్తాల్లో వేసోప్రెస్సిన్ ఉత్పత్తి కాకపోతే _____ వ్యాధి కలుగుతుంది.
10. తగినంత పెరుగుదల హార్మోన్ స్రవించకపోతే శరీర పెరుగుదలకు ఆటంకం ఏర్పడుతుంది. దీన్ని _____ అంటారు.
11. పెరుగుదల హార్మోన్ అతి ఎక్కువ మొత్తాల్లో ఉత్పత్తి అయితే _____వ్యాధి కలుగుతుంది.
12. రోజుకు 25 లీటర్లకుపైగా మూత్ర విసర్జన _____ వ్యాధిలో కలుగుతుంది.
13. మెడలో వాయునాళానికి దగ్గరగా ఉండే గ్రంధిని _____ అంటారు.
14. ఆహారంలో తగినంత అయోడిన్ లేకపోతే _____ గ్రంధి పరిమాణంలో పెద్దదవుతుంది.
15. తగినంత థైరాక్సిన్ హార్మోన్ ఉత్పత్తి కాకపోతే, శరీరం పెరుగుదల తక్కువై పిల్లలు మానసికంగా ఎదగరు. ఈ స్థితిని_____అంటారు.
16. _____స్రావం జీవక్రియ రేటును పెంచి, శరీరంలో ఎక్కువ ఉష్ణోగ్రతను ఉత్పత్తి చేస్తుంది.
17. ఆహారంలో అయోడిన్ లోపం వల్ల వచ్చే వ్యాధి _____.
18. పార్శ్వఅవటు గ్రంథులు స్రవించే హార్మోన్_____.
19. రక్తంలోని కాల్షియం, ఫాస్ఫేట్‌ల స్థాయిని నియంత్రించే హార్మోన్ _____.
20. పెరాథార్మోన్ హార్మోన్ ఎక్కువగా ఉత్పత్తి అయితే అది _____స్థితికి దారి తీస్తుంది.
21. మూత్రపిండాలపై టోపీ మాదిరిగా ఉండే గ్రంథులు _____.
22. అధివృక్క గ్రంధి వెలుపలి భాగాన్ని_____లోపలి భాగాన్ని _____ అంటారు.
23. అధివృక్క గ్రంధి వల్కలం_____, _____అనే హార్మోన్‌లను ఉత్పత్తి చేస్తుంది.
24. శరీరంలో కార్బోహైడ్రేటులు, ప్రోటీన్‌లు, కొవ్వుల జీవక్రియను క్రమబద్ధం చేసే హార్మోన్_____.
25. శరీరంలో_____హార్మోన్ సోడియం, నీరు పునఃశోషణలో తోడ్పడుతుంది.
26. అధివృక్క గ్రంధిలోని_____భాగం ఎడ్రినలిన్ హార్మోన్‌ను స్రవిస్తుంది.
27. మానసిక ఉద్రేకాలను కలిగించే హార్మోన్_____.

28. మన శరీరంలో మిశ్రమ గ్రంధి_____.
29. లాంగర్‌హన్స్ పుటికలు_____లో ఉంటాయి.
30. _____లోపం వల్ల డయాబెటిస్ మిల్లిటస్ వ్యాధి కలుగుతుంది.
31. గైకోజన్‌ను గ్లూకోజ్‌గా మార్చే హార్మోన్_____.
32. రక్తంలో_____పరిమాణం తక్కువైనప్పుడు గ్లూకాగాన్ స్రవిస్తుంది.
33. ముష్కాలు_____హార్మోన్‌ని స్రవించే హార్మోన్.
34. పురుషుల్లో ద్వితీయ లైంగిక లక్షణాలను అభివృద్ధి చేసే హార్మోన్_____.
35. టెస్టోస్టిరాన్ లోపం వల్ల పురుష లక్షణాలను అభివృద్ధి కాని స్థితిని_____అంటారు.
36. జరాయువు ఏర్పడటంలో సహాయపడే హార్మోన్ _____.
37. పిండ ప్రతిస్థాపనకు సహాయపడే హార్మోన్‌ను _____ అంటారు.
38. శరీరంలో జీవక్రియ రేటును వృద్ధి పరచి, ఎక్కువ ఉష్ణాన్ని ఉత్పత్తి చేయడంలో తోడ్పడే హార్మోన్ _____.
39. గర్భధారణ సమయంలో గర్భాశయం పెరగడానికి సహాయపడే హార్మోన్_____.
40. రక్తంలో గ్లూకోజ్ పరిమాణం ఎక్కువైనప్పుడు _____ హార్మోన్ స్రవిస్తుంది.

జవాబులు

1. పీయూష గ్రంథి; 2. పీయూష గ్రంధి; 3. పీయూష గ్రంథి;4. హార్మోన్‌లు; 5. వినాళ; 6. రక్తం; 7. నిర్వాహక కణజాలం, నిర్వాహక అంగం; 8. పీయూష గ్రంధి; 9. డయాబెటిస్ ఇన్‌సిపిడస్; 10. మరుగుజ్జు తనం; 11. అతిదీర్ఘకాయత్వం; 12. డయాబెటిస్ ఇన్‌సిపిడస్; 13. అవటు గ్రంధి; 14. అవటు గ్రంధి; 15. క్రిటినిజమ్; 16. అవటు గ్రంధి; 17. సామాన్యగా యిటర్; 18. పెరాథార్మోన్; 19. పెరాథార్మోన్; 20. టిటాని; 21. అధివృక్క గ్రంధులు; 22. వల్కలం, దవ్వ; 23. కార్టిసాల్, ఆల్డోస్టీరాన్; 24. కార్టిసాల్; 25. ఆల్డోస్టీరాన్; 26. దవ్వ; 27. ఎడ్రినలిన్; 28. క్లోమం; 29. క్లోమం; 30. ఇన్సులిన్; 31. గ్లూకాగాన్; 32. గ్లూకోజ్; 33. టెస్టోస్టిరాన్; 34. టెస్టోస్టిరాన్; 35. నపుంసకత్వం; 36. ప్రోజేస్టిరాన్; 37. ప్రోజేస్టిరాన్; 38. థైరాక్సిన్; 39. ప్రోజేస్టిరాన్. 40. ఇన్సులిన్